# గెత్సెమనెలో క్రీస్తు యొక్క ప్రార్థన

## 1. అది ఏకాంత ప్రార్థన

ఆయన తన శిష్యుల నుండి తన్ను తాను వేరుచేసుకొని తోటలోకి వెళ్లెను (లూకా 22:41);మరియు "కొంతదూరము సాగిపోయి" అనియు మరలా "తిరిగి పోయెను" అని మనకు చెప్పబడినది (మార్కు 14:35,39); తన్ను తాను ప్రత్యేకపరచుకొనెనను మాట కొన్ని స్థలములకు ప్రార్థన కొరకై ఏకాంతముగా తాను మాత్రమే వెళ్లుటను సూచించు చున్నది.

## 2. అది విధేయత గల ప్రార్థన

ఆయన “నేలమీద పడి... ప్రార్థించెను” (మార్కు 14:35) తన శరీరము యొక్క స్థితి తన ఆత్మీయ విధానమును సూచించుచున్నది. ఆయన సాగిలపడెనని మత్తయి చెబుతున్నాడు (మత్తయి 26:39) మరియు ఆయన "మోకాళ్లూని” అని లూకా చెబుతున్నాడు (లూకా 22:41).

## 3. అది కుమారుని ప్రార్థన

(మార్కు 14:36) . “అబ్బా, తండ్రి" అని ఆయన ప్రార్థించెను. తండ్రితో గల సన్నిహిత సంబంధము ఒక్కసారిగా ప్రత్యక్షపరచబడినది. తన విధేయత గల హృదయము తండ్రి ప్రేమ గల హృదయముతో ఏకీభవించుచున్నది.

## 4. అది ఆసక్తితో కూడిన ప్రార్థన

(లూకా 22:42),(హెబ్రీ 5:7). ఆయన పైన ఉన్న ఒత్తిడి వలన తన శరీరములో నుండి రక్తపు బిందువులు వచ్చుచుండెను, అయితే ఆయన నిరుత్సాహపడుటకు బదులు "ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థించెను.

## 5. అది కాపాడే ప్రార్థన

ఏలయనగా ఆయన తన్ను ప్రత్యేక పరచుకొని అనే మాటలు ప్రార్థన చేయుటయేగాక, ఆవిధముగా ముమ్మారు చేసెను (మార్కు 14:39). "అడుగుడి, వెదకుడి, తట్టుడి" అని క్రీస్తు బోధించిన ప్రార్థనను అది సూచించుచున్నదిగదా (మత్తయి 7:7), మరియు ఇది పౌలు తన శరీరములో ఉన్న ముల్లు తీసివేయబడవలెనని ముమ్మారు ప్రార్థన చేసినదానికి నిశ్చయముగా ఇది సాదృశ్యముగా ఉన్నది (2 కొరింథీ 12:8)

## 6. అది వీడ్కోలు ప్రార్థన

మొదటగా క్రీస్తు ఆ పాత్ర తొలగించబడాలని ప్రార్థించాడు. అయితే దానికి మినహాయింపు నిచ్చాడు, "అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము" (మార్కు 14:36). ఆయన రెండవమారు వెళ్ళి" నా తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని యిది నా యొద్ద నుండి తొలగిపోవుట సాధ్యము కానియెడల, నీ చిత్తమే సిద్ధించు గాక అని ప్రార్థించెను" అని మత్తయి మరి కొంచెము దానికి కలుపుతున్నాడు (మత్తయి 26:42). మొదటి ప్రార్థనలో రెండు "చిత్తములు" అగపడుచున్నది, “నా చిత్తము” మరియు “నీ చిత్తము”, అయితే రెండవ ప్రార్థనలో "తండ్రి చిత్తము మాత్రమే తెలుపబడినది; అటు తరువాత ఆయన నిర్ధారణ పూర్వకముగా దీనిని గ్రహించి ఇట్లనెను, "తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా అని పేతురుతో అనెను" (యోహాను 18:11).

## 7. అది జవాబు తెచ్చిన ప్రార్థన

(లూకా 22:43) తండ్రి విన్నాడు, అక్కడున్న దేవదూతలు దైవతనయుని ప్రార్థనలో బలపరచిరి, విచారకరమైన ఆ గెత్సెమనెలో, బాధతో కూడిన భయంకరమైన ఆ పాత్రలోనిది ఆయన త్రాగెను, అటు తరువాత జీవములోనికి, ఆనందములోనికి మరలా లేచెను.దుఃఖమనెడి తుఫానులు మనలను చుట్టుముట్టినప్పుడు, వ్యధాభరిత దృశ్యాలు మనలను ఏడ్చేలా చేసినప్పుడు, ఆ విచాకరమైన గెత్సెమనె వైపు కన్నులెత్తి, అక్కడ మన రక్షకుని తిలకించుదాం, ఆయన వలే, దీనులమై తలవంచుదాం ప్రార్థనలో."